# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శుక్రవారం | 12-12-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:321 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఇండిగో ప్రయాణికులకు ఊరట

విమాన సర్వీసుల అంతరాయంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులకు ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో గురువారం ఊరట కల్పించే ప్రకటన చేసింది. ఈ నెల ప్రారంభంలో విమానాల రద్దు, ఆలస్యం కారణంగా తీవ్రంగా నష్టపోయిన వారికి రూ. 10,000 విలువైన ట్రావెల్ వోచర్లను అందిస్తున్నట్లు తెలిపింది.



### స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి
## ధరలు

- వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఫెడ్ రిజర్వ్
- భవిష్యత్తులో వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి
- ఉదయం స్వల్పంగా తగ్గి, ఫెడ్ నిర్ణయం తర్వాత పెరిగిన ధరలు

న్యూఢిల్లీ,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
బంగారం, వెండి ధరలు గురువారం స్వల్పంగా పెరిగాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ విలువైన లోహాల ధరలు పెరిగాయి. భవిష్యత్తులో వడ్డీ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతున్న నేపథ్యంలో ధరలు పెరుగుతున్నాయి.

### మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి
# సంబంధం లేదు

- మెస్సీ హైదరాబాద్ పర్యటన ప్రైవేట్ కార్యక్రమం అని రేవంత్ వెల్లడి
- ఈవెంట్‌కు హాజరు కావాలని రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం
- ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్
- ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోంది
- అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నంది
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం



హైదరాబాద్,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు. 'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు.



### తెలంగాణ తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో
# కాంగ్రెస్ జోరు

- తొలి విడతలో 3,834 సర్పంచ్ పదవులకు ఎన్నికలు
- 776 మంది కాంగ్రెస్, 312 మంది బీఆర్ఎస్, 63 మంది బీజేపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు
- కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లెలో తల్లి గంగవ్వపై కూతురు సుమలత 91 ఓట్లతో విజయం

హైదరాబాద్,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
తెలంగాణ రాష్ట్రంలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. సాయంత్రానికి వెలువడిన ఫలితాల సరళిని పరిశీలిస్తే, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో విజయం సాధించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తల్లి, కుమార్తె మధ్య పోటీ నెలకొంది. రిజర్వేషన్‌లో బీసీ మహిళకు కేటాయించడంతో శివరాత్రి గంగవ్వను బీఆర్ఎస్ బలపరచగా, ఆమె కుమార్తె సుమలతను కాంగ్రెస్ బలపరిచింది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపులో తల్లి గంగవ్వపై కుమార్తె సుమలత 91 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.




### అరుణాచల్‌లో
## రోడ్డు ప్రమాదం

- 21 మంది కూలీలతో వెళుతున్న ట్రక్కు లోయలో పడిపోయిన వైనం
- ఈ ఘటనలో 17 మంది మృతి చెందినట్లు అనుమానం
- సోమవారం జరిగిన ప్రమాదం గురువారం వెలుగులోకి

డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇండో-చైనా సరిహద్దుకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. 21 మంది కార్మికులతో వెళుతున్న ఓ ట్రక్కు అదుపుతప్పి లోతైన లోయలో పడిపోయింది. ఈ దుర్ఘటనలో 17 మంది కార్మికులు మరణించి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు.

### వరంగల్ ఎన్ఐటీలో తెలంగాణ తొలి
## జెన్-జి పోస్టాఫీసు ప్రారంభం

- యువతను ఆకట్టుకునేలా రంగురంగుల హంగులతో రూపకల్పన
- విద్యార్థులకు స్పీడ్ పోస్ట్‌పై ప్రత్యేక డిస్కౌంట్లు, వై-ఫై సదుపాయం
- తొలిరోజే భారీ స్పందన.. పెద్దఎత్తున ఖాతాలు తెరిచిన విద్యార్థులు, సిబ్బంది



వరంగల్,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
తెలంగాణలో మొట్టమొదటి 'జెన్-జి' థీమ్ పోస్టాఫీసు వరంగల్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) ప్రాంగణంలో ప్రారంభమైంది. ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యధర్ సుబుద్ధి బుధవారం దీనిని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ సుమితా అయోధ్య, ఎన్ఐటీ రిజిస్ట్రార్ సునీల్ కుమార్ మెహతా, హనుమకొండ డివిజన్ ఎస్పీ నరేంద్ర బాబు హాజరయ్యారు.




### ఏపీ రాజధాని అమరావతిలో
## కాగ్ కార్యాలయం

- అమరావతిలో కాగ్ కార్యాలయ భవనానికి కేంద్రం ఆమోదం
- రాజధాని అభివృద్ధిలో ఇది కీలక అడుగన్న కేంద్ర మంత్రి పెమ్మసాని

అమరావతి,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగు పడింది. అమరావతిలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కార్యాలయ భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

### ఏపీ-కర్ణాటక
## సరిహద్దు వివాదం

- ఏపీ-కర్ణాటక సరిహద్దులోని వివాదాస్పద గనుల పరిశీలన
- అనంతపురం జిల్లాలో పర్యటించిన జస్టిస్ సుధాన్షు ధూలియా కమిటీ
- ఆరు మైనింగ్ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన బృందం



అమరావతి,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా కొనసాగుతున్న సరిహద్దు గనుల వివాదంపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుధాన్షు ధూలియా నేతృత్వంలోని ఈ కమిటీ నిన్న అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలంలోని వివాదాస్పద ప్రాంతాల్లో పర్యటించింది.




### గాడిన పడుతున్న
## ఇండిగో సేవలు

- సాధారణ స్థితికి చేరుకుంటున్న ఇండిగో కార్యకలాపాలు
- గురువారం 1950 విమాన సర్వీసులు నడపడమే లక్ష్యమని ప్రకటన
- ఇండిగోపై నిఘా పెట్టిన డీజీసీఏ ప్రత్యేక బృందం

న్యూఢిల్లీ,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
గతవారం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొన్న ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో నెమ్మదిగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. కార్యకలాపాలను పునరుద్ధరిస్తున్నామని, ఈరోజు 1,950కి పైగా విమానాలను నడపాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించింది.

### ఢిల్లీలో తగ్గని
# వాయు కాలుష్యం

- మూడో రోజూ 'పూర్' కేటగిరీలోనే గాలి నాణ్యత
- నగరంలోని పదికి పైగా ప్రాంతాల్లో 300 దాటిన కాలుష్యం
- కనిష ఉష్ణోగ్రతలు మరింత తగ్గే అవకాశం ఉందన్న ఐఎండీ



న్యూఢిల్లీ,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వరుసగా మూడో రోజు గురువారం కూడా గాలి నాణ్యత 'పూర్' కేటగిరీలోనే కొనసాగుతోంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) గణాంకాల ప్రకారం, ఈ ఉదయం 7 గంటలకు నగరంలో సగటు వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 285గా నమోదైంది. ఇది 'వెరీ పూర్' కేటగిరీ (301)కి చాలా దగ్గరగా ఉండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. నగరంలోని పదికి పైగా పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ ఇప్పటికే 300 మార్కును దాటి 'వెరీ పూర్' కేటగిరీలో నమోదైంది. ఆనంద్ విహార్‌లో 300, అశోక్ విహార్‌లో 328, చాందినీ చౌక్‌లో 305, ఐటీఓ వద్ద 309గా కాలుష్య తీవ్రత రికార్డయింది. ఢిల్లీని ఆనుకుని ఉన్న నోయిడాలో సగటు ఏక్యూఐ 294గా ఉండగా, గ్రేటర్ నోయిడాలోని కొన్ని ప్రాంతాల్లో 331 వరకు నమోదైంది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావుకు
# సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ


- నేడు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బేషరతుగా లొంగిపోవాలని ఆదేశం
- ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి సూచన



హైదరాబాద్,డిసెంబర్11,(నిజం చెప్తుతాం)
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తెలంగాణ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారుల ఎదుట శుక్రవారం బేషరతుగా లొంగిపోవాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తునకు ప్రభాకర్ రావు ఏమాత్రం సహకరించడం లేదని, ఆయనకు గతంలో మంజూరు చేసిన మధ్యంతర అరెస్ట్ ఉపశమనాన్ని ఎత్తివేయాలని కోరుతూ సిట్ అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసులో కీలకమైన ఐఫోన్‌కు సంబంధించిన క్లౌడ్ ఖాతాల పాస్‌వర్డ్‌లను ఆయన రీసెట్ చేసి, సమాచారం ఇవ్వడం లేదని తమ పిటిషన్‌లో ఆరోపించారు. సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఈరోజు విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, విచారణ సందర్భంగా ప్రభాకర్ రావును శారీరకంగా హింసించవద్దని దర్యాప్తు బృందానికి ప్రత్యేకంగా సూచించింది. సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతో ఈ కేసులో ప్రభాకర్ రావు చుట్టూ ఉచ్చు మరింత బిగుసుకున్నట్లయింది.

# కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ విధానాన్ని పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 11: భూపాలపల్లి జిల్లాలో జరుగుతున్న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణపురం మండలంలో 8, రేగొండలో 12, కొత్తపల్లి గోరి మండలంలో 10, మొగుళ్లపల్లి మండలంలో 8 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ మరియు సెన్సిటివ్ కేంద్రాలుగా గుర్తించి, వాటిని జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. అలాగే, ఈ నాలుగు మండలాల్లో మొత్తం 36 మంది సూక్ష్మ పరిశీలకులను (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.



ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ శ్రీలత, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను,సోలార్, విద్యుత్ పోల్స్ ను తొలగించాలి





### - సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్

రామగుండం డిసెంబర్ 11,( నిజం న్యూస్)రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని తొమ్మిదో డివిజన్ జనగామ లో ప్రధాన రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న భారీ వృక్షాలను,సోలార్ పోల్స్ మరియు విద్యుత్ పోల్స్ ను తొలగించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో కార్పొరేషన్ అధికారులను కోరారు.గత కొన్ని సంవత్సరాలుగా జనగామ ప్రజలు ఇట్టి రోడ్డు అధ్వాన్నంగా..ఉందని కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరిన మేరకు, కార్పొరేషన్ అధికారులు గత పది రోజుల క్రితం రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆయన పేర్కొన్నారు.పాత రోడ్డు 20 ఫీట్లు ఉండగా దాన్ని 30 ఫీట్లుగా పెంచి,రోడ్డు నిర్మాణం పనులు మొదలు పెట్టారని ఆయన అన్నారు.ఇట్టి రోడ్డు కు ఇరువైపులా ఐదు ఫీట్ల వెడల్పు తో కంకర చూర నింపుతున్నారని,ఇందులో సోలార్ పవర్ లైటింగ్ పోల్స్,విద్యుత్ పోల్స్ తొలగించకుండా,భారీ వృక్షాలను తొలగించకుండా కంకరను నింపుతున్నారని దీని వల్ల రోడ్డు నిర్మాణం లోప భూయిష్టంగా ఉందని ఆయన తెలిపారు.కనుక కార్పొరేషన్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణానికి అడ్డంగా ఉన్న సోలార్ పవర్ లైటింగ్ పోల్స్,విద్యుత్ పోల్స్ మరియు భారీ వృక్షాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో..విద్యా వసతుల అభివృద్ధికి కేంద్రం వెంటనే చర్యలు తీసుకోవాలి..

### - ఎంపీ వంశీ కృష్ణ డిమాండ్

రామగుండం డిసెంబర్ 11, (నిజం న్యూస్)పార్లమెంటులో జరిగిన సమావేశంలో ఎంపీ తమ ప్రాంతంలో.. ఎస్సీ-ఎస్టి పిల్లల విద్యా పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ -విద్య హక్కు-అమలు ప్రస్తుతం వెలవెలబోతున్నదని, పరిస్థితి చాలా దారుణంగా ఉందని పేర్కొన్నారు.ఎంపీ మాట్లాడుతూ..."కాగితాలపై విద్య ఉచితంగా ఉందని చెప్పినా,పెద్దపల్లి తో సహా దేశంలోని,అనేక ప్రాంతాల్లో విద్య అందుబాటులో లేదు. చిన్నారులు పాఠశాలకు చేరుకోవడానికి కిలోమీటర్ల దూరం నడవాల్సి వస్తోంది. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ హాస్టళ్లు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయి,అని తెలిపారు.నవోదయ,ఎకలవ్య, కేంద్రియ విద్యాలయ, సైనిక్ స్కూల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి.తమ నియోజకవర్గానికి నవోదయ పాఠశాలను కోరినప్పటికీ,పొరుగు నియోజకవర్గానికి చెందిన విపక్ష ఎంపీ దానిని తమ ప్రాంతానికి తరలించారని ఎంపీ పారు మండిపడ్డారు.ఇలాంటి పక్షపాత నిర్ణయాలు విద్యా అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. ధర్మపురి ప్రాంతానికి నావోదయ పాఠశాలను తక్షణం




ఆమోదించాలి,అని డిమాండ్ చేశారు.పెద్దపల్లి,మంచిర్యాల జిల్లాల అభివృద్ధికి ఒక ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఒక కేంద్రియ విద్యాలయ్,ఒక సైనిక్ స్కూల్ మంజూరు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.విద్యే సమానతకు దారి అంబేద్కర్ ఉదాహరణవిద్య దేశంలో.. అతిపెద్ద సమానతను తీసుకొచ్చే శక్తి. విద్యతోనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం మారింది.అదే అవకాశం పెద్దపల్లి లో నీ ప్రతి ఎస్సీ-ఎస్టి పిల్లవాడికి కూడా దక్కాలి,అని ఎంపీ అన్నారు.తమ ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఇది మా బాధ్యత,మా పోరాటం,మా వాగ్దానం.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

### - ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
### - మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

మిడ్జిల్ డిసెంబర్ 11, (నిజం చెపుతాం)గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి తెలిపారు. గురువారం మిడ్జిల్ మండల కేంద్రంలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరపున పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సహకారంతో గ్రామాలకు అధిక నిధుల మంజూరు చేయించుకుని ప్రభుత్వం తరపున కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.గత ప్రభుత్వం 10 ఏళ్ల హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు జారీ చేశామని తెలిపారు.అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో పేదవారి ఇంటి కల నెరవేరిందని వారు తెలిపారు. ప్రతి గ్రామంలో



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించి గ్రామాలను అభివృద్ధి దిశగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు అభ్యర్థి ఎడ్ల శంకర్, మాజీ ఎంపిటిసి గౌస్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, బరిగెల వెంకటయ్య, సంపత్ కుమార్, బాలయ్య, దానియేలు, నరేందర్ రెడ్డి, జహంగీర్, చంద్రమౌళి, రామ్ గౌడ్ , వెంకటయ్య, కృష్ణ, శివ, పర్వతాలు, శ్రీనివాసులు, లక్ష్మారెడ్డి,రమేష్, రహీం, బాలస్వామి, ఉస్మాన్, మన్యం, కృష్ణ , జంగయ్య, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

జడ్చర్ల డిసెంబర్ 11, (నిజం చెపుతాం) శాసనసభ్యులుజనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాములకు మాచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మద్దతుగా సర్పంచ్ అభ్యర్థి పాణి గంటి కావేరి మరియు వార్డు సభ్యులు మద్దతుగా ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ



వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఖాజా పాషా లక్ష్మణ్ కొంగలి యాదయ్య రాజు కృష్ణారెడ్డి బాల్ రెడ్డి అనంతరెడ్డి కృష్ణయ్య %ూ% నారాయణ సత్యం శీను చట్టమని రమేష్ భాస్కర్ రెడ్డి తిరుపతి యా బుక్క చెన్నయ్య మహేష్ గౌడ్ ప్రీతం ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది

# పెద్దపల్లి జిల్లాలో 82.27 శాతం పోలింగ్ నమోదు..





### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - కలెక్టరేట్ లో మొదటి దశ పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

రామగుండం డిసెంబర్ 11,( నిజం న్యూస్)గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని,పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత 82.27 శాతం పోలింగ్ నమోదైందని,జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ాగురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఎన్.ఐ.సి కేంద్రంలో.. మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాలకు సంబంధించి ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ (స్క్రీన్స్ ద్వారా, పోలింగ్ సరళిని పరిశీలించి నమోదైన పోలింగ్ శాతం వివరాలను కలెక్టర్ ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో మొదటి విడత ఎన్నికలు జరుగుతున్న 5 మండలాల పరిధిలో 82.27 శాతం వరకు పోలింగ్ నమోదైందని, లక్షా 18 వేల 346 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఎన్నికల కౌంటింగ్

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### - కౌంటింగ్ ప్రక్రియ ముగియగానే ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వర్తించాలి..
### - మొదటి దశ పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

రామగుండం డిసెంబర్ 11, (నిజం న్యూస్)గ్రామీణ ప్రాంతాల్లో మొదటి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్ మండలం గుండారం లోని, ప్రభుత్వ జూనియర్ కళాశాల,జడ్పీహెచ్ఎస్, రామగిరి మండలంలోని కలవచర్ల జడ్పీహెచ్ఎస్ లో జరుగుతున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ముందుగా లెక్కించాలని అన్నారు. వార్డు సభ్యుల కౌంటింగ్,సర్పంచ్ కౌంటింగ్ సమాంతరంగా నిర్వహించేందుకు



అవసరమైన మేర సిబ్బంది, ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ లో ఎక్కడా ఎటువంటి అలసత్వం, తొందరపాటు లేకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు.కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత గ్రామంలో గెలుపొందిన వార్డు సభ్యులు,సర్పంచ్ లకు రిటర్నింగ్ అధికారులు సర్టిఫికెట్ అందించడంతో పాటు వార్డు సభ్యుల ద్వారా,ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా ముగిసే విధంగా చూసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట తాసిల్దార్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు

జడ్చర్ల డిసెంబర్ 11, (నిజం చెపుతాం) జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి వారి సతీమణి శ్రీమతి మంజులతో కలిసి రాజాపూర్ మండలం రంగారెడ్డిగూడా గ్రామంలో వార్డ్ నెంబర్ 1లో పోలింగ్ బూత్ 12 లో తన భార్య మంజుల తల్లి శశికళతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు మొదటి దశలో భాగంగా రాజాపూర్, నవాబ్ పెట్, ఊర్కొండ, మండలంలో మండలాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని, రెండో విడత మిడ్జిల్ మండలం మూడో విడత జడ్చర్ల, బాలనగర్ మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయని అన్నారు. నెంబర్ఓటుహక్కువినియోగించుకున్నారు.ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# మంటల్లో కాలిపోయిన ఎస్బిఐ ఎటిఎం

జడ్చర్ల డిసెంబర్ 11, (నిజం చెపుతాం)జడ్చర్ల మండలం లోని మండల తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎస్బిఐ ఎటిఎం లో మంటలు అంటుకున్నాయి.మంటలను గమనించిన వెంటనే డయల్ హండ్రెడ్ సించిన స్థానికులు. ఫైల్ సిబ్బం కు మరియు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారుసమాచారం అందుకున్న ఫైర్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మీకాంత్ మరియు వారి టీం సత్వరమే ఎస్బిఐ ఎటిఎం సెంటర్ చేరుకొని



మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.ఎస్బిఐ ఏటీఎంలో మంటలు ఎందుకు చెలరేగాయి షార్ట్ సర్క్యూట్ కారణమా లేదు అంటే ఏసీ యూనిట్లు ఏదైనా లోపమా ఇతరత్రా కారణాలు తెలియాల్సి ఉంది విషయం తెలుసుకున్న జడ్చర్ల సిఐ కమలాకర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.ఎస్బిఐ బ్యాంక్ వాళ్ళు ఎవరు ఆ సమయానికి ఏటీఎం దగ్గరికి రాలేదు.ఎస్బిఐ ఏటీఎంలో ఏమైనా నగదు నిల్వలు ఉన్నాయా వాటికి ఏమైనా మంటలు అంటుకున్నాయా లేదా అనే విషయం తెలియాల్సి ఉంది.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకిందాం...

### - భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: డిసెంబర్ 11(నిజం చెపుతాం)భువనగిరి మండల పరిధిలోని నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి గెలుపు కోసం భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కోసం నాగిరెడ్డిపల్లి గ్రామం సర్పంచ్ అభ్యర్థి జక్క రాఘవేందర్ రెడ్డి క్రమ సంఖ్య 2 కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని





నాగిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్ గౌడ్,మాజీ పిఎస్పీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి,బల్గూరి మధుసూదన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ పార్టీ గౌడ్,అబ్బగాని వెంకట్ గౌడ్,బీరు మల్లయ్య,కేశవపట్నం రమేష్,కస్తూరి పండు,మధు,దేవేందర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి.కిరణ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,ఇట్టబోయిన గోపాల్, ముజీబ్,తాడెం రాజశేఖర్,పెంట నితీష్, నాగారం సూరజ్,అజయ్ తదితర నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి అంటే రవన్న.. రవన్న అంటే శేరిలింగంపల్లి...

శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మసీద్ బండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డివిజన్లు పెరిగిన సందర్భంగా ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో, ఏ డివిజన్ అయినా మనదే సారు కారు సర్కారు కెసిఆర్.... అనే నినాదంతో కెసిఆర్ సార్ చేసిన అభివృద్ధి 33 జిల్లాలు వ్యాప్తంగా ఎక్కడున్నా మనదే ఇప్పుడు విభజించిన డివిజన్లు కూడా మన గులాబీ డివిజన్లే ఎట్టి పనికైనా మట్టి పనికి అయినా బీఆర్ఎస్ కార్యకర్తలే. కొత్తగా ఏర్పడ్డ డివిజన్ లో పార్టీ కి పనిచేసిన కార్యకర్తలకి టికెట్ ఇప్పించుకొని గెలిపించుకుంటాము.శేరిలింగంపల్లి 106 డివిజన్ మూడు ముక్కలు అయినా కూడా కార్యకర్తలు కలిసి పనిచేయాలని ఈ సందర్భంగా తీర్మానించుకున్నారు. 3 డివిజన్లో అయినా కూడా రవన్న ఆధ్వర్యంలో కలిసి పని చేస్తాం.. ఈ మూడు డివిజన్లు కూడా పూర్తి బాధ్యత మన రావన్న వె... ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కె.ఎన్. రాములు, మల్లేశ్ ముదిరాజ్, వెంకట్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్, గడ్డ మహేష్, ఆర్. జమ్మయ్య, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, నవీన్ గౌడ్, మున్నా, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శ్రీకాంత్ యాదవ్, కృష్ణ, సుమన్, ప్రవీణ్ యాదవ్, రాజు చారి, స్వామి ముదిరాజ్, శ్రీశైలం యాదవ్, రామ దేవి, స్వరూప, శశికళ, ఆశ, మారాజు, దివ్య, నిరూప, అనిత, రాజేశ్వరి, నాగమణి మరియు ఇతరులు పాల్గొన్నారు.





# పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కొరకు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి. గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.అనంతరం జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మంజీరా డైమండ్ హైట్స్, ఎన్టీఆర్ నగర్, కేశవ నగర్, నేతాజీ నగర్, నల్లగండ్ల హుడా కాలనీ ప్రాంతాల్లో సీసీ రోడ్లు తీవ్రంగా దెబ్బతినడం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే కొత్త సీసీ రోడ్లను వేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇదే విధంగా ఇందిరా నగర్ బంజారా స్మశాన వాటికలో సీసీ రోడ్డు, బర్నింగ్ పాయింట్, లైటింగ్ ఏర్పాటు, మెయిన్ గేట్ నిర్మాణం, బోర్‌వెల్ రిపేర్ వంటి అత్యవసర పనులను కూడా వెంటనే పూర్తి చేయాల్సిన అవసరాన్ని తెలియజేశారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఓపెన్ జిమ్, లైట్ల ఏర్పాటు, బఫెలో లేక్ బ్యూటిఫికేషన్ వంటి పౌరహిత్య అభివృద్ధి పనుల కోసం జిహెచ్ఎంసి%–%సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ హేమంత్ భోర్కడే సానుకూలంగా స్పందిస్తూ, తక్షణ అంచనాలు చేయించి అవసరమైన నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి తో సమావేశమై గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై, చేపట్టవలసిన అభివృద్ధి పనులపై,కొనసాగుతున్న అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు పెండింగులో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి త్వరిత గతిన పూర్తయ్యేలా చూడాలని డిప్యూటీ కమిషనర్ ని కార్పొరేటర్ కోరారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఎల్లేష్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ శివ పాలేపు, వైస్ ప్రెసిడెంట్ దేవేంద్ర, జనరల్ సెక్రటరీ శృతి, కల్చరల్ సెక్రటరీ వీనస్, ఇందిరా నగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి నాయక్, ఉపాధ్యక్షుడు ధనరాజు నాయక్, జనరల్ సెక్రటరీ సంజయ్ నాయక్, ట్రెజరర్ రాజు నాయక్, సీనియర్ నాయకులు తిరుపతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు ఆసరాగా ప్రేమ నిలయం

–ంజనవరి 1న ప్రారంభించనున్న చిన్న జీయర్ స్వామి

సోమాజిగూడ, డిసెంబర్11 (నిజం చెప్తాం): వయోభారం తో పాటు నిలువ నీడ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధులకు ఆశ్రయం కల్పించనున్నట్లు కిన్నెర వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ నాగ చంద్రిక దేవి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగేశ్వరరావు, ఇందిరా రెడ్డి, శిల్పా, బెనారస్ బాబుతో కలిసి మాట్లాడారు. గత 20 ఏళ్లుగా అనాథ శవాలకు అంత్యక్రియలు చేయడంతో పాటు వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నట్లు చెప్పారు. తమ సేవ కార్యక్రమాలను తెలుసుకున్న మై హోమ్ రామేశ్వరరావు అర ఎకరం స్థలంతో పాటు రెండు కోట్ల రూపాయల విరాళంగా అందించారని చెప్పారు. ఆయన ఇచ్చిన విరాళంతో 100 మంది వృద్ధులకు ఆశ్రయం కల్పించేలా




భవనాలను నిర్మించినట్లు చెప్పారు. సదరు భవనాన్ని జనవరి 1న చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. దాతలు సహకరిస్తే తమ సేవ కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు.

# ఫోర్జరీ సంతకాలతో మాతాత భూమిని కబ్జా చేశారు



**- న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన ప్రముఖ నటుడు ఎస్.వి.రంగారావు మనవడు**

సోమాజిగూడ, డిసెంబర్ 11(నిజం చెప్తాం): ఫోర్జరీ సంతకాలతో తమ ఇంటిని కబ్జా చేయడమే కాక అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అలనాటి నటుడు ఎస్ వి రంగారావు మనవడు రంగారావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో న్యాయవాది అంజన్ గౌడ్ తో కలిసి ఆయన మాట్లాడారు. మాసబ్ ట్యాంక్ శాంతినగర్ లోని 1966వ సంవత్సరంలో 446 చదరపు అడుగుల స్థలాన్ని తమ తాత ఎస్వి రంగారావు కొనుగోలు చేశారని చెప్పారు. సదరు స్థలంలో నిర్మించిన ఇంటిని 1995లో శ్రీనివాస్ అనే వ్యక్తికి లీజుకు ఇచ్చామని తెలిపారు. నమ్మకంగా ఉంటూ శ్రీనివాస్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 2007లో తమసంతకాలను ఫోర్జరీ చేసి సదరు ఇంటిని స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. మున్సిపల్ టాక్స్ చెల్లించేందుకు వెళ్లిన తమకు విషయం తెలవటంతో ఆశ్చర్యపోయామని అన్నారు. తక్షణమే ఈ విషయంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా తమకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. ఈ వివాదం కొనసాగుతుండగానే ఇంటిని కూల్చివేసి నూతన నిర్మాణాలు చేపట్టారని చెప్పారు. దీనిపై న్యాయస్థానాన్ని తిరిగి ఆశ్రయించగా సదరు స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. న్యాయస్థానం ఆదేశాలను అమలు చేయాలని పలుమార్లు అధికారులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయిందని అన్నారు. తాము ఒన్యాయం కోసం పోరాడుతుండగా అనేక అక్రమాలకు పాల్పడి కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తికి పోలీసులు మద్దతు పలకడమే కాక అడిషనల్ డిసిపి స్థాయి అధికారి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఈ అంశంలో ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరారు.

# తమ బ్రాండ్ అంబాసిడర్ మొహమ్మద్ సిరాజ్ తో హైదరాబాద్ లో మొట్టమొదటి సారిగా ఫ్యాన్ మీట్ - గ్రీట్ను నిర్వహించిన స్కెచర్స్.

శేరిలింగంపల్లి, డిసెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ది కంఫర్ట్ టెక్నాలజీ కంపెనీ, స్కెచర్స్, హైదరాబాద్ లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో భారతదేశపు ఫాస్ట్ బౌలింగ్ సంచలనం మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేకమైన, అత్యంత ఉత్సాహపూరితమైన ఫ్యాన్ ఈవెంట్ను నిర్వహించింది. ఈ బ్రాండ్ మొట్టమొదటి సారిగా తమ బ్రాండ్ ప్రచార కర్త మొహమ్మద్ సిరాజ్ స్వస్థలంలో ఫ్యాన్ మీట్ %ఌ% గ్రీట్ నిర్వహిస్తున్న సందర్భంగా, ఈ కార్యక్రమం అభిమానులకు తమ స్థానిక హీరోతో కనెక్ట్ అవ్వడానికి, అతనితో సంభాషించటానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. భారతదేశపు అత్యంత భయంకరమైన పేసర్లలో ఒకరిగా మరియు క్రికెట్ ఐకాన్ గా మారడానికి అతని ప్రయాణాన్ని వేడుక జరుపుకుంది.భారతదేశంలో ఎక్కువగా ఆరాధించబడుతున్న క్రికెట్ ఐకాఎన్ లో ఒకరిగా మారిన ఏస్ పేసర్ తో ముచ్చటించటానికి అభిమానులు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారు సిరాజ్ తో కనెక్ట్ అవ్వడానికి, సరదా సవాళ్లలో పాల్గొనడానికి ఈ సందర్భం కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన శక్తివంతమైన, చిరస్మరణీయ అనుభవంలో భాగం కావడానికి అవకాశం కల్పించింది. ఈ వాతావరణం అత్యంత ఉత్సాహపూరితంగా మారింది, అభిమానుల పట్ల సిరాజ్ చూపే గౌరవం మరియు ఉత్సాహాన్ని ప్రతిబింబించింది.

ఈ కార్యక్రమం గురించి స్కెచర్స్ సౌత్ ఆసియా ప్రైవేట్ లిమిటెడ్ సిఇఒ రాహుల్ విరా మాట్లాడుతూ, "హైదరాబాద్ కు మొహమ్మద్ సిరాజ్ తో ప్రత్యేక అనుబంధం ఉంది, నేటి కార్యక్రమం ఆ బంధాన్ని వేడుక జరుపుకుంది. స్కెచర్స్ కుటుంబంలో భాగంగా, మా బ్రాండ్ అంబాసిడర్ గా హైదరాబాద్ కు చెందిన స్పీడర్ మొహమ్మద్ సిరాజ్ ఉండటం మాకు చాలా ఆనందంగా ఉంది. అతని శక్తి, నిబద్ధత మరియు స్ఫూర్తిదాయకమైన ప్రయాణం స్కెచర్స్ దేనిని సూచిస్తుందో దానికి సరిగ్గా సరిపోతుంది. ఈ మీట్ %ఌ% గ్రీట్ అభిమానులు అతనిని కలుసుకోవటానికి, ఆవిష్కరణలను సాటిలేని సౌకర్యంతో స్కెచర్ స్ కలిపే మా తాజా ప్రదర్శన–ఆధారిత కలెక్షన్ లను అన్వేషించడానికి ఒక గొప్ప అవకాశం" అని అన్నారు.

స్కెచర్స్ కుటుంబంలో చేరడం తన సంతోషాన్ని మొహమ్మద్ పట్ల సిరాజ్ పంచుకుంటూ, "హైదరాబాద్ నా ఇల్లు ఇక్కడ అభిమానులను కలవడం ఎల్లప్పుడూ చాలా ప్రత్యేకమైనది. స్కెచర్స్ తో భాగస్వామ్యం చేసుకోవటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఇది సౌకర్యం, పనితీరు, ప్రామాణికతను ప్రతిబింబించే బ్రాండ్. ఈ రోజు కార్యక్రమం ఆత్మీయత మరియు ఉత్సాహంతో నిండి ఉంది. ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరు చూపుతున్న ప్రేమ. అందిస్తోన్న మద్దతుకు నేను కృతజ్ఞుడను. స్కెచర్స్ కుటుంబం, నా అభిమానులతో మరిన్ని చిరస్మరణీయ క్షణాలను పొందాలని నేను ఎదురు చూస్తున్నాను" అని అన్నారు.శరత్ సిటీ క్యాపిటల్ మాల్లో లోయర్ గ్రౌండ్ ఫ్లోర్లోని స్కెచర్స్ స్టోర్, ఇప్పుడు 5500 చదరపు అడుగుల ఏ ం గ్రేడ్ స్థలంలో ఉంది. గత సంవత్సరం పునరుద్ధరించబడి, తిరిగి ప్రారంభించబడింది. నిరంతరం పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ తర్వాత ఈ అప్గ్రేడ్ వచ్చింది. విస్తృతమైన, మరింత లీనమయ్యే రిటైల్ అనుభవాన్ని అందించడానికి బ్రాండ్ దాని మునుపటి 1800 చదరపు అడుగుల ఫార్మాట్ నుండి విస్తరించడానికి ప్రేరేపించబడింది. నేడు, ఈ స్టోర్ స్కెచర్స్ సిగ్నేచర్ కంఫర్ట్ టెక్నాలజీతో కూడిన బ్రాండ్ యొక్క విస్తృతశ్రేణి జీవనశైలి, పనితీరు కలెక్షన్ లను ప్రదర్శిస్తుంది.





# ఎక్లాస్ ఖాన్ పేటలో బతికి వస్తాం అనుకోలేదు..

## మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముందే దారుణంగా కొట్టారు..

షాద్ నగర్ డిసెంబర్ 11 (నిజం చెపుతాం )పార్టీ కోసం సేవ చేసాం.. మాజీ ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేశాం.. అయినా మమ్ములను మనుషుల కింద కూడా లెక్క చేయలేదు.. మెడలో బంగారు గొలుసు లాక్కొని, చేతిలో సెల్ఫోన్ లు గుంజుకొని ఇష్టా రాజ్యాంగ కొట్టారు.. తమ అహంకారాన్ని బయటపెట్టారు.. అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి వర్గం నాయకులు దినేష్ సాగర్, కాట సుధీర్, మధుసూదన్ రెడ్డి తదితర నేతలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై, ఆయన కుమారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్లు మాట్లాడుతూ కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే వర్గీయులు సొంత పార్టీ కార్యకర్తలు అయిన తమపై దాడి చేయడం దారుణం అన్నారు. దినేష్ సాగర్ మాట్లాడుతూ నా మిత్రుడైన ప్రవీణ్ ఎన్నికల్లో నిలబడ్డ నేపథ్యంలో అతడిని పలకరించేందుకు రాత్రి 8 గంటల సమయంలో వెళితే సుమారు 200 మంది వాహనాన్ని ఆపి తమపై దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడిలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారులు రవీందర్ యాదవ్, మురళి యాదవ్ కూడా ఉన్నారని ఆరోపించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఇష్టారాజ్యంగా బూతులు తిడుతూ తమపై దాడికి పాల్పడ్డారన్నారు. తాము ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా వాహనంలో వెళితే ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి డబ్బుల పంపిణీ కోసమే తమను పంపాడని పోలీసుల ముందు చెప్పాలని మాజీ ఎమ్మెల్యే



కళ్ళముందే తమను దారుణంగా కొట్టారని తెలిపారు. అంజయ్య యాదవ్ ఓడిపోయినప్పుడు ఏడ్చిన వాళ్లలో తాము ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటిది ఎవరో చెప్పింది విని తమపై దాడులకు, దౌర్జన్యానికి పాల్పడడం దారుణం అన్నారు. ప్రజలు ఇకనైనా దీనిని గుర్తించి వారికి తగిన గుణపాఠం నేర్పాలని అన్నారు. నవీన్ రెడ్డి వైపు ఉండడమే తమపై దాడికి కారణమని వారు వెల్లడించారు. షాద్ నగర్ వాళ్లు తమ గ్రామానికి ఎందుకు వచ్చారు అని చెబుతున్న వారు మరి షాద్ నగర్ పట్టణంలో వారు ఎందుకు వస్తానని ఇక్కడ రాజకీయం వారికి ఏం పని అని ప్రశ్నించారు. తన కులం పేరుతో తమ సామాజిక వర్గాన్ని కూడా రవీందర్ యాదవ్ తిట్టాడని తమ సత్తా ఏమిటో కూడా చాటుదామని తాము కూడా గాజులు వేసుకుని కూర్చోలేదని హెచ్చరించాడు. ఈ మీడియా సమావేశంలో నేతలు శివా చారి, గోపాల చారి, జాన్సన్, మహేష్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

# మియాపూర్ లో బాధిత కుటుంబాలని పరామర్శించిన యలమంచి ఉదయ్ కిరణ్..

శేరిలింగంపల్లి,డిసెంబర్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – మియాపూర్ పరిధిలో జరిగిన రెండు వేరువేరు ఘటనల్లో బాధిత కుటుంబాలను యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ పరామర్శించారు.మియాపూర్ ఎఫ్.సి.ఐ కాలనీకి చెందిన రాజేష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న వెంటనే, ఉదయ్ కిరణ్ ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి, అవసరమైన సాయం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు.అదే విధంగా మియాపూర్ కృష్ణ సాయి అపార్ట్మెంట్‌కి చెందిన పెనుగొండ నవీన్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన నేపథ్యంలో, ఉదయ్ కిరణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ సందర్భన లో శరత్, కృష్ణ, వంశీ, రత్నాచారి, ప్రవీణ్, వినోద్, వాసు, సతీష్, వినయ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.





# తెలంగాణలో అఖండ-2 టికెట్ ధరల పెంపుపై హైకోర్టులో పిటిషన్

రేపు (డిసెంబరు 12) భారీ అంచనాలతో విడుదల కానున్న 'అఖండ 2: తాండవం' సినిమా టికెట్ ధరల పెంపు వ్యవహారం తెలంగాణ హైకోర్టుకు చేరింది. టికెట్ రేట్లు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన అనుమతిని సవాల్ చేస్తూ శ్రీనివాస్ రెడ్డి అనే న్యాయవాది ఉన్నత న్యాయస్థానంలో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు, టికెట్ ధరల పెంపుతో పాటు ప్రత్యేక షోల నిర్వహణపై కూడా విచారణ జరపనున్నట్లు తెలిపింది.నందమూరి బాలకృష్ణ నటిస్తున్న 'అఖండ 2' సినిమాకు డిసెంబర్ 12 నుంచి 14వ తేదీ వరకు టికెట్ ధరలు పెంచుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్‌పై రూ.50, మల్టీప్లెక్స్‌లలో రూ.100 అదనంగా వసూలు చేసుకోవచ్చు. డిసెంబర్ 11న ప్రదర్శించే ప్రీమియర్ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించేందుకు కూడా ప్రభుత్వం అంగీకరించింది.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన బోథ్ విడిసి కార్యవర్గం

నేరడిగొండ డిసెంబర్ 11(నిజం న్యూస్, ప్రతినిధి ):కేసీఆర్ సంకల్పం, పోరాటం, వారు చేసిన అభివృద్ధిని చూసి బోథ్ విడిసి అధ్యక్షులు అల్లకొండ పోతన్న, ఉపాధ్యక్షులు సయ్యద్ యాసిన్, జనరల్ సెక్రటరీ సాయినాథ్ గౌడ్ గార్లతో పాటు పలువురు విడిసి కార్యవర్గ సభ్యులు తూము గంగయ్య, ఆకుల మోహన్, ఆర్ గజనంద్, డి భీంలింగ్, సంద నగేష్, మల్లెపూల విజయ్, సాయి సాగర్ ఈరోజు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రం కోసం పోరాడిన కేసీఆర్ తో కలిసి నడవాలని బోథ్ అభివృద్ధిలో భాగమవ్వాలని ఈరోజు పార్టీలో చేరమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రజలు కేసీఆర్ నే కోరుకుంటున్నారని, నియోజకవర్గంలో చేరికల జోరు పెరిగిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం బీఆర్ఎస్



పార్టీలో రావడానికి నాయకులు లైన్ కడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, శ్రీధర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్, సుభాష్, అల్లకొండ ప్రశాంత్, సిర్పె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదువెల్లి సర్పంచ్‌గా సుంకె ప్రసాద్ ఘన విజయం

యాదగిరిగుట్ట,డిసెంబర్ 11(నిజంచెపుతాం) మండలంలోని సాదువెల్లి గ్రామం సర్పంచ్‌గా సుంకె ప్రసాద్ గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పులుగం బిక్షపతి పై 168 ఓట్ల మెజార్టీతో ఘన విజయాన్ని సాధించారు. పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా ముగిసిన తర్వాత వెలువడిన ఫలితాల్లో ప్రత్యర్థపై ఆధిక్యంలో నిలిచి సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఎత్తున బాణా సంచా



కాల్చి ఆనందోత్సాహలతో, బ్యాండు మేళలతో సంబరాలు చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ఈ బాధ్యత దక్కిందన్నారు.సాదువెల్లి అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానన్నారు. తాగునీరు,సీసీ రోడ్లు,శానిటేషన్, పేద కుటుంబాల సంక్షేమం, డ్రైనేజీ సమస్యలు, ప్రతీ రంగంలో మెరుగులు తీసుకొస్తానిఅయన హామీ ఇచ్చారు.

# ప్రశాంతంగా ముగిసిన మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్

**- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు**

డిసెంబర్ 11 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)కొన్నసాగుతున్న ఓట్ల లెక్కింపు పక్రియ... గ్రామాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లువిజయోత్సవ ర్యాలీలు పూర్తిగా నిషేధయి– జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్నిర్మల్ జిల్లా పరిధిలో మొదటి విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తిగా ప్రశాంత వాతావరణంలో సాగిందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ వెల్లడించారు.ఎన్నికల పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు.ప్రస్తుతం జరుగుతున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో అదనపు పోలీసు బలగాలను మోహరించామని, లెక్కింపు కేంద్రాల పరిసరాలలో పటిష్టమైన



బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవాల ర్యాలీలకు అనుమతి లేదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘనకు ఎవరూ ప్రయత్నించకూడదని, ప్రజలు మరియు అభ్యర్థులు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# రామచంద్రపురం నియోజవర్గ రోడ్ల నిర్మాణానికి రూ.22.22 కోట్లు మంజూరు- మంత్రి వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్..డిసెంబర్ 11.. నిజం చెపుతాం న్యూస్...రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చొరవతో రామచంద్రపురం నియోజక వర్గంలోని పలు రోడ్లకు మోక్షం కలగనుంది. రామచంద్రపురం నియోజవర్గంలోని రామచంద్రపురం, కాజులూరు, కె. గంగవరం మండలాల్లోని 13 రోడ్లు నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం



పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా రూ. 22.22 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం పరితపిస్తున్న మంత్రి సుభాష్ ఈ నిధులు మంజూరులో కృషిచేసి సఫలీకృతులయ్యారు. గడచిన 18 నెలల కూటమి ప్రభుత్వ హయాంలో సుమారు 150 కోట్లతో నియోజవర్గాన్ని అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం మంజూరైన నిధులతో కాజులూరు మండలంలో రూ. 15.97 కోట్లతో తొమ్మిది రోడ్లు, కె.గంగవరం మండలంలో రూ. 4.76 కోట్లతో మూడు రోడ్లు, రామచంద్రపురం లో ఒక రోడ్డు రూ. 1.49 కోట్లు వెరసి మొత్తం రూ.22.22 కోట్లు వెచ్చించి రోడ్లు నిర్మించనున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో గుంతల మయంగా, అధ్వానంగా తయారైన రోడ్లను కూటమి ప్రభుత్వం దప దఫాలుగా బాగు చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రోడ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచి ఈ నిధులు మంజూరు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంతో నియోజవర్గంలో రోడ్లు దాదాపు కొత్త రూపు సంతరించుకుంటాయని భావిస్తున్నారు. రామచంద్రపురం నియోజవర్గానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్లు నిధులుతో అభివృద్ధి చేయడం మంత్రి సుభాష్ కృషి, పట్టుదలేనని పలువురు విశ్లేషలకులు చెబుతుండడం గమనార్హం.రామచంద్రపురం మండలంలో కేఎన్ఎఫ్ ( కాకినాడ నర్సాపురం పెర్రి రోడ్డు ) నుంచి వెంకటాయపాలెం టు గణపతి నగరం 2.622 కిమీ రూ. 1.49 కోట్లు.అలాగే కె గంగవరం మండలంలో కే ఎన్ ఎఫ్ రోడ్ నుంచి సుందరపల్లి వయా కొత్తపేట 3.289 కిమీ రోడ్డు రూ. 1.92 కోట్లు, పేకేరు నుంచి పోలమూరుపాడు –దుగ్గుదూరు 2.686 కిమీ రోడ్డు రూ. 1.48 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొత్తకొంపలు వయా కుడుపూరు సావరం 2.475 కిమీ రోడ్డు రూ. 1.36 కోట్లు వెరసి మొత్తం రూ. 22.22 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. ప్రజల మౌలిక సదుపాయాలైన రోడ్ల నిర్మాణం, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు వెచ్చిస్తుందని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రామకోటి ముగింపులో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**- దైవ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టం శివానంద భారతి**

నేరడిగొండ డిసెంబర్ 11(నిజం న్యూస్, ప్రతినిధి )నేరడిగొండ మండలంలోని సవర్గావ్ రోడ్డులో గల శివాలయంలో గత 5 రోజుల నుండి జరుగుతున్న శ్రీ రామ కోటి ఆఖరి రోజు సందర్భంగా నిర్వహించిన పూజలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఆధ్యాత్మిక మార్గంలో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. వీరి వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాథోడ్ సురేందర్, గులాబ్ మరియు మండలంలోని గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రచారానికి కదం తొక్కిన కూటమి నాయకులు!

**- గ్రామాభివృద్ధి మా లక్ష్యం**
**- కాకర్ల గ్రామ సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి బానోత్ ఘమ్మ**
**- కత్తెర గుర్తుపై ఓట్లు వేయాలని ప్లకార్డులతో గ్రామంలో విస్తృత ప్రచారం**



డిసెంబర్ 11(నిజం చెపుతాం న్యూస్) వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామ పంచాయితీ భద్రాది కొత్తగూడెం జిల్లా:కాకర్ల గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కూటమి సిపిఐ టిడిపి బలపరిచిన భానోత్ ఘమ్మ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు కృషి నిరంతర సాధన చేసే యోధులకే విజయద్వారం స్వాగతం పలుకుతుంది సామాన్యులను సైతం అసమాన్యులు గా తీర్చిదిద్దగల శక్తి సాధనకు ఉంది దీనికి ప్రణాళిక క్రమశిక్షణ లక్ష్యంపై గురి ఏ స్థాయి పోటీ అయిన అనునిత్యం సాధనే విజయానికి బాట వేస్తుందిరాజకీయాలకతీతంగాప్రజాసేవ కోసం ప్రజలందరూ ఓట్లు వేసి సర్పంచిగా శ్రీమతి భానోత్ ఘమ్మ%ఎ/శీ% బద్రు నాయక్ ను గెలిపించుకోవాలని,కూటమి అభ్యర్థులను వార్డు మెంబర్లను కూడాగెలిపించుకోవాలని సీనియర్ నాయకులు చావా వెంకట్రామారావు పేర్కొన్నారు ప్రజల మనిషి అని,ప్రజల కోసమే అంకిత భావంతో పనిచేసే ఇటువంటి నేతలనే ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంటే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు గ్రామాభివృద్ధిలో భాగంగా గత కాలంలో నిజమైన నిరుపేదలు బలహీనవర్గాలకు న్యాయం జరగలేదని అర్హులైన ప్రతి పేద ప్రతి కుటుంబానికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని రోడ్లు తాగునీటి సౌకర్యం వీధి దీపాలు ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచడానికి మెరుగైన పారిశుధ్య వ్యవస్థను ఏర్పాటు చేయడానికి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కాకర్ల గ్రామ ప్రజలు ఆలోచనపరులని,ఎన్నో సందర్భాల్లో సరైన తీర్పునిచ్చారని,ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా చక్కని ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే, వివాద రహితురాలైన,సేవ గుణం కలిగిన అభ్యర్థి కే అత్యధిక ఓట్లను కట్టబెడతారని పేర్కొన్నారు విజయం పట్ల తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని తెలిపారు ఎక్కడికెళ్లినా ప్రజలు మాట చెబుతున్నారని వెల్లడించారు నిజాయితీపరులను గెలిపించిన చరిత్ర కాకర్ల గ్రామానికి ఉందని గుర్తు చేశారు కుట్రలు,కుతంత్రాలతో కొంతమంది నేతలకు తాత్కాలిక ఆనందాలు పొందినా,ప్రజల ఆలోచన ఎల్లప్పుడూ నీతి కలిగిన నేతల వైపే ఉంటుందని తెలిపారు ప్రజా క్షేత్రంలో అధర్మానికి చోటు లేదన్నారు గెలుపును ఎవరు ఆపలేరని వెల్లడించారు అభివృద్ధికి శక్తివంచన మేర కృషి చేస్తానని అన్నారు, కాకర్ల గ్రామపంచాయతీ ఆడబిడ్డగా తమని ఆదరించాలని కూటమి సర్పంచ్ అభ్యర్థి భానోత్ ఘమ్మ తెలిపారు మోడల్ పంచాయితీగా మారుస్తానన్నారు వివక్ష లేకుండా సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని గౌరవిస్తామని మీరందరూ పెద్ద మనసు చేసికొని నన్ను గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా చేస్తానని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను స్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను గ్రామ ప్రజలకు అందించడంలో ముందు ఉంటానని ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ప్రజలను కోరారు మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలు తెలుసుకుని తక్షణ పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు వివిధ వార్డు అభ్యర్థులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తన ఫుట్ బాల్ సరదా కోసం రూ.వంద కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం

**- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి.**

డిసెంబర్ 11 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)సీఎం రేవంత్ రెడ్డిఇదిముమ్మాటికీ ఆర్థిక నేరమేప్రజాధనంతో ఫుట్‌బాల్ ఆడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ప్రజలు నిన్ను ఫుట్ బాల్ ఆడుకుంటారుసీఎం ఫుట్ బాల్ సరదా కోసం రూ100 కోట్లకుపైగా ఖర్చు పెట్టడం ప్రజాధనం దుర్వినియోగం కాదా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో మెస్సీతో ఫుట్ బాల్ మ్యాచ్ ఆడడానికి ప్రభుత్వం రూ.ఎన్ని కోట్లు ఖర్చు చేస్తోందో, ఏ యో శాఖల నుంచి ఖర్చు చేస్తోందో, ఎందుకు ఖర్చు చేస్తోందో సీఎం వివరణ ఇవ్వాలి. సీఎం రేవంత్ టీమ్ ను సింగరేణి స్పాన్సర్ చేస్తోందని మీడియాలో చూసాను. ఈ ఫుట్ బాల్ ఆట కోసం సింగరేణి డబ్బులను ఎంత ఖర్చు చేస్తున్నారు. ఎందుకు ఖర్చు చేస్తున్నారు. ఇవే డబ్బులను సింగరేణిలో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి లేదంటే కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయవచ్చు కదా ప్రభుత్వ శాఖలేవైనా దుబారా ఖర్చులు చేస్తే ను కట్టడి చేయాల్సిన సీఎం, స్వయంగా తన సరదా కోసం దుబారా చేయడం ఆర్థిక నేరమేలి మెస్సీ టీమ్ తో రేవంత్ టీమ్ ఫుట్ బాల్ ఆడడం వల్ల రాష్ట్రానికిఅంతర్జాతీయ ఫుట్ బాల్ దిగ్గజం లియోనిల్ మెస్సీ ఒక ఎగ్జిబిషన్ మ్యాచ్ ఆడితే, అప్పీయరెన్స్ ఫీజు కింద రూ.70 కోట్లు తీసుకుంటారని మీడియా చూసా( సబ్జెక్టు కరెక్షన్. )మరి మెస్సీకి ఇచ్చే అప్పీయరెన్స్ ఫీజు ఏ ప్రభుత్వ శాఖ ఇస్తోంది. దాని వల్ల కలిగే ప్రయోజనమేంటి మెస్సీకి ఇచ్చే మొత్తంతోపాటు ఆయన




వ్యక్తిగత భద్రత సిబ్బందికి వసతి, విమాన ఖర్చులను ప్రభుత్వమే భరిస్తున్నది. అంతా కలిపి రూ.వంద కోట్లకుపైగా ప్రభుత్వం ఖర్చు చేస్తున్నది.లి ఫుట్ బాల్ మ్యాచ్ నిర్వహణ కోసం ప్రజాధనం ఖర్చు చేయడంపై క్యాబినెటు భేటీలో చర్చ జరిగిందా. మరి రూ.వంద కోట్లకు పైగా జనం సొమ్మును ఖర్చు చేస్తున్నపుడు క్యాబినెట్ అనుమతి అవసరం లేదా మేం లేవనెత్తిన ఈ ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పిన తర్వాతనే ఫుట్ బాల్ మ్యాచ్ ఆడాలి. లేదంటే ఈ ఫుట్ బాల్ మ్యాచ్ కు వ్యతిరేకంగా బిజెపి నిరసన కార్యక్రమాలు చేపడుతుంది. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా రేపు హైదరాబాద్ రెడ్ హిల్స్ లోని సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సొంత ఊరు రంగారెడ్డి గూడలో బీజేపీ అభ్యర్థి విజయం సాధించింది.

జడ్చర్ల డిసెంబర్ 11, (నిజం చెపుతాం) గ్రామంలో ఉన్న మొత్తం ఓట్లలో 972 ఓట్లు పోలు కాగా.. కాంగ్రెస్ అభ్యర్థి అంజలికి 459 ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి కాటేపాగ రేవతికి 490 ఓట్లు వచ్చాయి.మొదట బీజేపీ అభ్యర్థి రేవతి ఆరు



ఓట్ల మెజారిటీ సాధించగా.. అధికార పార్టీ నాయకులు రీకౌంటింగ్ కు డిమాండ్ చేశారు. రేవతికి రీకౌంటింగ్లో మెజారిటీ 31 ఓట్లకు పెరిగింది. కాగా అనిరుద్ రెడ్డి సొంత మండలం రాజాపూర్లో మెజారిటీ స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకుంటుందని కౌంటింగ్ సరళి వల్ల తెలుస్తోంది. ఎమ్మెల్యే సొంత మండలం. సొంత ఊరులో వ్యతిరేక ఫలితాలు వస్తుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# దిశ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.

బయ్యారం:డిసెంబర్.11. (నిజం చెపుతాం)మండల కేంద్రంలోని బయ్యారం మండల దిశ రిపోర్టర్,సీనియర్ జర్నలిస్టు,మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు,నాయిని ఇంద్రారెడ్డి తండ్రి నాయిని పుల్లారెడ్డి ఈనెల 5న, అనారోగ్యంతో మృతి చెందాడు. .విషయం తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి బుధవారం రాత్రి వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్పునందించారు.అనంతరం వారి కుటుంబ బాగోగుల విషయాలను అడిగి తెలుసుకున్నారు.కుటుంబానికి అండగా ఉంటామని,అధైర్య పడవద్దని వారికి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,వెంకటపతి, నాయకులు సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, వార్త రిపోర్టర్ సుమన్ రెడ్డి,కపిల్,ప్రకాష్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దంతూరి సత్తయ్యకు ఘన సన్మానం

వలిగొండ డిసెంబర్ 11 (నిజం చెపుతాం) రామన్నపేట న్యాయస్థానంలో ఇటీవల సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దంతూరి సత్తయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, రాపోలు కృష్ణ, చందు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం మండలంలో 5గ్రామాలకు 7.40 కోట్లు విడుదల చేసిన డిప్యూటీ సీఎం పవన్

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో ): పోలవరంలోని గ్రామాలకు చెందిన రహదారుల సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గురువారం స్పందించారు. ఈగ్రామాలలో తెరసుకొన్న ఐదు గ్రామాలు.. గవరవరం, గంగన్నగూడెం, తిమ్మన కుంట, కృష్ణంపాలెం ఏడువాడలపాలెం రహదారుల నిర్మాణం కోసం రూ. 7.40 కోట్ల నిధులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విషయం లో స్థానిక నేత వర్మ గురెత్తు తున్నారని సమాచారం. రాబోయే రోజుల్లో పిఠాపురం నియోజకవర్గం ప్రశ్నర్ధకం కానున్నది వాస్తవం.



# ప్రజా వైద్య విద్య కోసం అనపర్తి గళం- కోటి సంతకాల మహా యజ్ఞం

అనపర్తి డిసెంబర్ 11(నిజం చెపుతాం న్యూస్) ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం అనపర్తిలో ప్రజా ఉద్యమంగా మారింది.వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజలు మద్దతు తెలియజేశారు.నాలుగు మండలాల్లో గ్రామాలు సందర్శిస్తూ,ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే తీవ్ర ప్రభావాన్ని పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించారు.ఈ అవగాహన యాత్ర ఫలితంగా అనపర్తి నియోజకవర్గంలోనే భారీ సంఖ్యలో ప్రజలు ముందుకు వచ్చి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 60,129 మంది ప్రజలు సంతకాలు చేసి, ప్రజా వైద్యాన్ని కాపాడాలనే తమ సంకల్పాన్ని వ్యక్తం చేశారు.సేకరించిన పత్రాలను జిల్లా వైయస్ఆర్‌సీపీ కార్యాలయానికి పంపేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటుచేశారు.పార్టీ కార్యాలయంలో మీడియా,ప్రజల సమక్షంలో కోటి సంతకాల పత్రాలను ప్రదర్శించిన అనంతరం,డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి జెండా ఊపి వాహనాన్ని పంపించారు.ఈ సందర్భంగా మీడియాతో




మాట్లాడుతూ,ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ దారుణం.ప్రజా వైద్యాన్ని అమ్మకానికి పెట్టే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.డిసెంబర్ 15 జిల్లా కార్యాలయం నుంచి పార్టీ కేంద్ర కార్యాలయానికి పత్రాల తరలింపు డిసెంబర్ 17నా వైయస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ కి కోటి సంతకాల ప్రతులను అందజేయనున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రజా వైద్య పరిరక్షణలో తమ పాత్రను నిర్వర్తించారు.

# నాకు న్యాయం చేయండి అధికారులారా

యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) డిసెంబర్ 11ఒక్క సంతకం కోసం గర్భవతి అని చూడకుండా ఇంటికి ఆఫీస్ కి అనేకమార్లు తెప్పించుకున్న వైనం ఎండపల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే.కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, యూ కొత్తపల్లి మండలం, ఎండపల్లి, రాంజీనగర్ఆమె పేరు నూతటి చాందిని వైఫ్ ఆఫ్ కండెల్లి శ్రీనివాస్ గత మూడు, నాలుగు నెలల క్రితం కాకినాడ డి ఎం హెచ్ ఓ ఆఫీస్ నుండి ఆశా కార్యకర్తలు నోటిఫికేషన్ వచ్చింది. అప్పుడు ఆమె తీర్మానం అప్లికేషన్ ఇచ్చారు అప్పటినుండి ఎటువంటి సమాచారం ఏమీ ఇవ్వలేదు. నిన్న అనగా 10/12/2025 తారీకున కొత్తపల్లి పి హెచ్ సి నుండి ఫోన్ చేసి వి హెచ్ ఎన్ సి తీర్మానం సంతకాలు పెట్టించి కొత్తపల్లి పీ హెచ్ సీ కి తీసుకురమ్మన్నారు. వి హెచ్ ఎన్ సి తీర్మానం మీద సంతకానికి గ్రామ సచివాలయానికి వెళ్ళగా అక్కడ సచివాలయంలో సర్పంచ్ లేరు అక్కడనుండి ఇంటికి వెళ్ళాము అక్కడ తీర్మానం మీద సంతకం చేయమని ఆయనకి ఇవ్వగా ఆయన నేను పెట్టనని అన్నారు ప్లీజ్ సర్ ఈరోజే ఆఖరి రోజు అని అడిగితే పెద్ద పెద్ద కేకలు వేశారు గర్భిణీ



అయినా నన్ను అటు ఇటు తిప్పించడం తప్పు కదా అలాంటి సర్పంచ్ మీద వెంటనే తగిన చర్యలు తీసుకోమని ఎం పీ డీ వో కి, సెక్రటరీ కి, వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇతర అధికారులకు ప్రస్తుతం ఉన్న మండల నాయకులకు, మీడియా వారిని నాకు న్యాయం చేయమని ఆమె బాధను వ్యక్తపరిచింది.

# పందలపాకలో భారతీయ భాషోత్సవం 2025 వేడుక

### - "భాషలు వేర్వేరు-భావం ఒక్కటే" అన్న సందేశంతో విద్యార్థుల్లో ఔన్నత్యపు అవగాహన

బిక్కవోలు డిసెంబర్ 11(నిజం చెపుతాం న్యూస్)తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం పందలపాకలోని శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోభారతీయ భాషా ఉత్సవం 2025 ను విద్యాశాఖ మార్గదర్శకాల ప్రకారం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.మహాకవి భారతి గా గుర్తింపు పొందిన సుబ్రమణ్యం భారతి జయంతి పురస్కరించుకొని భాషలు అనేకం%-%భావం ఒక్కటే అనే విషయంపై పాఠశాల భాష ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులతో పలు సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించారు.భారతి జీవిత గాథ, ఆయన కవిత్వం,స్వాతంత్ర్య సమరంలో చేసిన సేవలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. తమిళనాడుకు చెందిన ఈ మహాకవి భారతీయ జాతీయోద్యమంలో అజరామరమైన కీర్తి పొందిన కవి,రచయిత, పత్రికా సంపాదకుడు అని వారికి తెలియజేశారు.అదేవిధంగా,భారత రాజ్యాంగం స్వీకరించిన 22



భారతీయ భాషల విశిష్టత,అవి మాట్లాడే ప్రాంతాలు, వాటి సాంస్కృతిక ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి విద్యాభిలాషను పెంపొందించారు.వారం రోజుల పాటు జరిగిన ఈ భాషోత్సవ కార్యక్రమాలు విద్యార్థుల్లో భాషల పట్ల ప్రేమ,భారతీయ సంస్కృతిపై గర్వభావం నింపాయనిఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వీరభద్రరావు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జంతువుల పట్ల కరుణ కలిగి ఉండాలి

### - డా.అడ్డాల

కాకినాడ, డిసెంబర్ 11 (నిజం ప్రతినిధి):స్థానిక ఎస్ పి సి ఎ ఆవరణ లో డ్రైవ్ ఫర్ నీడీ యానిమల్స్ డే సందర్భంగా మంతెన రామ్ ఆధ్వర్యంలో శ్రీ సత్య దంత వైద్యశాల వైద్యులు డా అడ్డాల సత్యనారాయణ మరియు సిబ్బంది చే గోవులు కు గ్రాసం అందచేశారు. ఈ కార్యక్రమానికి అతిథిగా దేగల సతీష్ పాల్గొన్నారు.



డా.అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ "డిసెంబర్ 11 న నిస్సహాయ జంతువుల కోసం ఆహారం, నీరు, మరియు ఇతర అవసరమైన వస్తువులను సేకరించి స్థానిక జంతు సంరక్షణ కేంద్రాలకు, షెల్టర్లకు విరాళంగా అందించే ప్రత్యేకమైన రోజు అని అన్నారు, తద్వారా జంతువులకు ఈ సమయంలో సహాయం చేయడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని తెలిపారు.మానవులు ఆనందం, బాధ, ఒంటరితనం, కోపం, ద్వేషం మరియు ఇతర భావాలను ఆస్వాదించినట్లే, జంతువులకు కూడా అలాంటి భావోద్వేగాలు ఉంటాయని, జంతువులు అలాంటి భావాలను వ్యక్తపరచలేవు కాబట్టి జంతువుల పట్ల కరుణ మరియు సానుభూతి భావాలను చూపడం మన సహజ బాధ్యత అని అన్నారు. మంతెన రామ్ మాట్లాడుతూ "ఈ పవిత్ర గోవుల కు గ్రాసం కొరత లేకుండా చూడాలని కోరారు, మీ మిత్రులతో మాట్లాడి వీటి అవసరాల కు సరిపడా ఆహారం అందించాలని కోరారు, మా ఎస్ పి సి ఎ లేదా రెస్క్యూ గ్రూపులను సంప్రదించి, వారికి ఏది అవసరమో అడగాలని తెలిపారు. దేగల సతీష్ మాట్లాడుతూ " మీ స్నేహితులు, కుటుంబ సభ్యులు, ద్వారా ఈ పుణ్యకార్యక్రమం గురించి ప్రచారం చేయాలని కోరారు,సేకరించిన విరాళాలు సంబంధిత జంతు సంరక్షణ సంస్థలకు లేదా అవసరమైన కుటుంబాలకు పంపిణీ చేయాలని,ఈ కార్యక్రమాల ద్వారా, జంతువులు సురక్షితంగా, పోషకాహారంతో ఉండేలా చూసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి సి ఎ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### -రాష్ట్ర కాపు జేఏసీ డిమాండ్.



కాకినాడ,డిసెంబర్ 11 (నిజం ప్రతినిధి):రాష్ట్రంలోని కాపు సంఘాలు ఒక తాటి మీదకి రావాలని రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు వాసిరెడ్డి ఏసుదాసు పిలుపునిచ్చారు. గురువారం కాకినాడలోని కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కాపు, తెలగ, వంటరి, బలిజ, తూర్పు, మున్నూరు కాపు రాష్ట్ర జేఏసీ ఆత్మీయ సమావేశం దాసు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి రాష్ట్రంలో పలు జిల్లాలను కాపు జేఏసీ ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న కాపులకు ప్రాధాన్యతనిచ్చి, పరిపాలన సాగాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కాపుల అండదండలతోనే అధికారం చేజిక్కించుకుని అధికారం కొనసాగిస్తుందన్నారు. ఈ సందర్భంగానే రాష్ట్రంలోని కాపు సంఘాలన్నీ ఒక తాటి మీదకు వచ్చి ఒకే మాటగా కొనసాగినట్లయితే భవిష్యత్తు కాపులదేనని ఆశాభావం వ్యక్తం చేశారు. కాపులతో కలిసేందుకు దళిత, బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలకు చెందిన నేతలు ఆసక్తి చూపుతున్నారని వారితో కలిసి పయనించాలని అక్కడకు హాజరైన ముఖ్య నేతలు సూచనలు చేశారు. రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ శాంతియుతంగా కాపులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారని దానిని తక్కువగా అంచనా వేయొద్దని సూచించారు.రాజ్యాధికార దశగా ప్రయత్నం చేయాలని పలువురు నేతలు తమ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అనంతరం కాపు ఐక్యతను ప్రదర్శించారు. రాష్ట్ర జేఏసీ నాయకులు ఆరేటి ప్రకాష్, ఎర్ర వేణుగోపాల రాయుడు రామదేవు సీతయ్య దొర, మల్లాడి విష్ణు, వంగ సత్యనారాయణ, జంక్షన్ బాబ్జి, కోన ఉమేష్, కూరాకుల చినబాబు, మావులూరి సురేష్ నాయుడు, గొల్లపల్లి లక్ష్మణ రావు, మాధవరపు తిరుమలరావు, గుండు శ్రీనివాసరావు, వాసిరెడ్డి జ్యోతి కుమార్, దూళ్ళ నాగభూషణం, కొప్పిశెట్టి శ్రీను, గంగిరెడ్డి వెంకటరమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా ఈగల్ టీమ్ ఆధ్వర్యంలో భారీగా గంజాయి పట్టివేత

### - ఏడుగురు సభ్యులను అరెస్ట్ చేసిన పోలీస్ సిబ్బంది...

### - జిల్లా ఎస్పీ బిందు మాధవ్ (ఐపిఎస్)



నిజం చెపుతాం పత్రిక(స్పెషల్ బ్యూరో)కాకినాడ జిల్లా: కాకినాడ జిల్లాలో భారీగా గంజాయి రవాణా చేస్తున్న ఏడుగురు వ్యక్తులను జిల్లా ఈగల్ టీమ్ పోలీస్ శాఖ పట్టుకొంది. వీరినుండి 13,29,690 విలువ చేసే గంజాయిని ఈగల్ టీమ్ స్వాధీనం చేసుకొంది. విశాఖపట్నం నుండి ఎన్.ఎచ్-16 పోలవరం కాలువ మీదుగా బూరుగుపూడి శివారు నుండి పెద్దాపురం తరలిస్తుండగా వీరు దొరికారని జిల్లా ఎస్.పి తెలిపారు కాకినాడ జిల్లా ఎస్పి శ్రీ బిందు మాధవ్ ఐపిఎస్ వారి ఆదేశాల మేరకు ఈగల్ టీమ్ సహకారంతో గంజాయి బ్యాచ్ ను పెద్దాపురం డి.ఎస్.పి శ్రీ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో జగ్గంపేట సీఐ వైఆర్కే మరియు కిర్లంపూడి ఎస్ఐ శ్రీ జి సతీష్ సహకారంతో రైడ్ నిర్వహించగా, గంజాయి అక్రమ రవాణా చేస్తున్న ఏడుగురు నిందితులు దొరికారని కాకినాడ జిల్లా ఎస్పి బిందు మాధవ్ (ఐపిఎస్)తెలిపారు.ఈ సందర్భంగా గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారి వివరాలను ఆయన వెల్లడించారు.1) నకుల్ సింగ్ 30సంవత్సరాలు పాడేరు, (2 పాత గంజాయి కేసులు చీడికోట పి.ఎస్ లో, మాడుగుల పి.ఎస్ లో ఉన్నట్టు తెలిపారు.2) జంపా దుర్గాప్రసాద్ 22సంవత్సరాలు, పెద్దాపురం (పాత గంజాయి కేసు రంపచోడవరం లో),3) పంచదార స్వామి 24సంవత్సరాలు పెద్దాపురం.(పాత గంజాయి కేసు పెద్దాపురం పి.ఎస్ లో, 4) వనపర్తి రాజేష్ 22%ఎ% పెద్దాపురం, పాత గంజాయి కేసు తిమ్మాపురం పి.ఎస్ లో,5) సప్ప అశోక్ 23 సంవత్సరాలు, పెద్దాపురం, పెద్దాపురం పిఎస్ లో మర్డర్ కేసు, 6) లంక శ్రీ కళ్యాణ్ రామ్ 22సంవత్సరాలు, పెద్దాపురం,7) గొంపు అప్పారావు,వయసు 22సంవత్సరాలు పెద్దాపురం, విశాఖ ఏజెన్సీ నుండి పెద్దాపురం కు మొత్తం 24.690 కిలోల గంజాయిని తరలిస్తుండగా పట్టుకొని, 3 బైక్ లు,4 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, గంజాయి సరఫరా దారుడు నకుల్ సింగ్ పై (ఏ.1)గా పలు సెక్షన్ ల క్రింద స్థానిక పి.ఎస్ లో పిఠాపురం సి.ఐ రామకృష్ణ కేసు నమోదు చేసినట్టు ఎస్.పి బిందు మాధవ్ తెలుపుతూ, ఈ విషయంలో పాల్గొన్న శాఖ సిబ్బందిని ఆయన అభినందించారు.

# కళ్యాణదుర్గంలో టీడీపీ అభివృద్ధికె పట్టంకట్టిన కౌన్సిలర్లు

### - వాల్మీకి కులానికి చెందిన తలారి గౌతమి సోమశేఖర్ నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నిక...



నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో):కళ్యాణదుర్గంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ వాల్మీకి కులానికి చెందిన తలారీ గౌతమి సోమశేఖర్ మున్సిపల్ నూతన చైర్మన్ గా ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్మన్ ఎన్నిక కీలకంగా మారడంతో అటు వైసీపీ, ఇటు టీడీపీ పార్టీలు సభ్యులు సమంగా ఉండడంతో చైర్మన్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా ఇరు పార్టీలకు మారింది. ప్రతిష్టాత్మకంగా మారిన మున్సిపల్ చైర్మన్ విషయంలో స్థానిక టీడీపీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర తన చతురతను చూపించారు. నియోజకవర్గం అభివృద్ధి విషయంలో మడమతిప్పని నేతగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రని అక్కడ నియోజకవర్గం ప్రజలు కొనియాడుతున్నారు. కుల రాజకీయాలు చేయడం తమ సంస్కృతి కాదని ఈ సందర్భంలో ఎమ్మెల్యే అమిలినేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కి పదకొండు నెంబర్ బాగా అచ్చోచ్చిందని ఏద్దేవా చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తనవంతు సహకారం ప్రభుత్వం ద్వారా అందిస్థానని తెలిపారు. నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన తలారి గౌతమి మాట్లాడుతూ తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సహకారంతో, కుటుంబ సభ్యులుగా ఓటు వేసి తనకు సహకరించిన అందరి కౌన్సిలర్ లతో కలసి, మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్థానని అన్నారు. ప్రజల సమస్యలు తీర్చడానికి నిరంతరం పాటు పడతానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ లు అందరూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీశ్రేణులు బాణా సంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకొన్నారు.




# పిఠాపురంలో అర్ధరాత్రి మహిళపై దుండగుల దాడి

నిజం చెపుతాం పత్రిక (స్పెషల్ బ్యూరో)పిఠాపురం :కాకినాడ జిల్లా, పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం గ్రామంలో గత అర్ధరాత్రి దుండగుల దాడిలో ఒక మహిళ గాయపడింది. విషయం తెలుసుకున్న స్థానిక పిఠాపురం పోలీసులు హుటాహుటిన స్థానిక సంఘటన స్థలానికి చేరుకొని,ఆ మహిళను స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పిఠాపురం పోలీస్ లు అందించిన వివరాల ప్రకారం పిఠాపురంలో అర్ధరాత్రి మహిళపై కత్తితో దుండగులు దాడి చేశారని, పిఠాపురం గ్రామంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ లో అసిస్టెంట్ గా పనిచేస్తున్న అల్లం సునీత అనే మహిళపై, ఆసుపత్రి నుండి విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో మహిళను ఆగంతకులు వెంబడించి దాడికి పాల్పడ్డారని,ఈ సంఘటన పిఠాపురం సీతయ్య తోట శివారు నరసింగపురం రోడ్డులో జరిగిందని స్థానిక పోలీస్ లు వివరించారు.దుర్గటనకు పాల్పడిన ఆగంతకుల విషయంలో దర్యాప్తు చేపట్టామని, త్వరలోనే ఆగంతకులను పట్టుకొంటామని పిఠాపురం సీఐ పేర్కొన్నారు.

